# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 121 ఆదివారం 08-02-2026 పేజీలు : 4 వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## 8వ వార్డులో ముమ్మర ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్.





- నన్ను మీ సహోదరి గా ఆశీర్వదించండి.
- వార్డు అభివృద్ధికి సహకరించండి.
- 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 07 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్ ముమ్మర ప్రచారం చేస్తూ గడప గడపకు వెళుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ, మీ అందరి ఆదరాభిమానాలతో నాకు కేటాయించిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని, వార్డు అభివృద్ధికి మన ప్రియతమ నాయకులు నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున మున్సిపల్ నుండి నిధులను తీసుకువచ్చి మన వార్డు అభివృద్ధికి నా వంతు కర్తవ్యం గా పాటుపడతానని, మీ యొక్క సహాయ సహకారాలు అందిస్తారని, నేను మన వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క అవసరాలు తెలుసుకుంటూ, వార్డు ప్రజల కు ఏమేమి అవసరాలు ఉన్నవో సుదీర్ఘంగా సమీక్ష చేసి 8వ వార్డు లో గల అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా సహకరిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ కాలవలు నిర్మాణం, అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరం ఉన్న కొలది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత కరెంటు పథకం, గ్యాస్ సబ్సిడీ పథకం, వికలాంగులకు, వయోవృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు రావటానికి ప్రయత్నం చేస్తానని, నన్ను మీ సహోదరి గా ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తారని, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను ఆశీర్వదిస్తారని మీ తోపుట్టుగా మీకు పేరు పేరునా నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులో గల స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళ సోదరీ, సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో దూసుకొస్తున్న కారు...



- జోరుగా ప్రచారం...కారు కేసీఆర్ కావాలి అంటున్నారు ప్రజలు...
- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో శనివారం ఏడో వార్డు ఎనిమిదవ వార్డ్ పదో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థులను బలపరచడానికి ప్రచారంలో పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. తెలంగాణ రాష్ట్ర పోర్ట్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి పట్టణంలోని పలు కాలనీ లీలల్లో ప్రచారం చేస్తూ అభ్యర్థులను బలపరిచారు టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాల గురించి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు భారీ ఎత్తున విఆర్ఎస్ పార్టీని గెలిపించాలి అని కారు గుర్తుకు ఓటు వేసి కల్వకుర్తి పట్టణంలోని 22 వార్డులలో భారీ మెజార్టీతో కారు గుర్తును జరిపించి అభ్యర్థులను మీరు బలపరచాలని ఓటర్లను సూచించారు. కెసిఆర్ . కేటీఆర్ హరీష్ రావు అంటే మీ అందరికీ తెలుసు. నిరంతరం తెలంగాణ ప్రజలు యోగక్షేమాలు అభివృద్ధి బడుగు బలహీన వర్గాలకు టిఆర్ఎస్ పార్టీ ఒక కుటుంబం లాంటిది అనే విషయం ఓటర్లు గమనించి ప్రస్తుతమున్న ప్రభుత్వం విఫలమైంది. ప్రతి ఒక్కరు కూడా గత పది సంవత్సరాలు చేసిన మంచి పనులను దృష్టిలో పెట్టుకొని మళ్ళీ సారు కెసిఆర్ కావాలి అంటున్నారు కారు గుర్తుకే మా ఓటు అంటున్నారు ఇదేవిధంగా మీరందరూ కూడా కల్వకుర్తి పట్టణంలోని ఏడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నేరేటి ఇందు మల్లేష్ ను. . 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కలిగిరి భాగ్యలక్ష్మి బాలయ్యను. పదో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి తాయార్ అలీ నీ భారీ మెజార్టీతో గెలిపించాలి అని ప్రచారంలో భాగంగా ప్రజలకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. విజితా రెడ్డి భాస్కరరావు.ఈ కార్యక్రమంలో విజయ్ గౌడ్. జిల్లెల్ల జంగయ్య. ముత్యాల రమేష్. గోపాల్. కిషోర్ .నరేష్. అంజి యాదవ్. రామకృష్ణ. బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ఎన్నికల ఇన్చార్జిలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 13వార్డు అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం.





- నన్ను మీ సహోదరి గా ఆశీర్వదించండి.
- వార్డు అభివృద్ధికి సహకరించండి.
- 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 07 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్ ముమ్మర ప్రచారం చేస్తూ గడప గడపకు వెళుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ, మీ అందరి ఆదరాభిమానాలతో నాకు కేటాయించిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని, వార్డు అభివృద్ధికి మన ప్రియతమ నాయకులు నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున మున్సిపల్ నుండి నిధులను తీసుకువచ్చి మన వార్డు అభివృద్ధికి నా వంతు కర్తవ్యం గా పాటుపడతానని, మీ యొక్క సహాయ సహకారాలు అందిస్తారని, నేను మన వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క అవసరాలు తెలుసుకుంటూ, వార్డు ప్రజల కు ఏమేమి అవసరాలు ఉన్నవో సుదీర్ఘంగా సమీక్ష చేసి 8వ వార్డు లో గల అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా సహకరిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ కాలవలు నిర్మాణం, అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరం ఉన్న కొలది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత కరెంటు పథకం, గ్యాస్ సబ్సిడీ పథకం, వికలాంగులకు, వయోవృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు రావటానికి ప్రయత్నం చేస్తానని, నన్ను మీ సహోదరి గా ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తారని, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను ఆశీర్వదిస్తారని మీ తోపుట్టుగా మీకు పేరు పేరునా నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులో గల స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళ సోదరీ, సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీ గెలుపు, మూడో వార్డ్ అభివృద్ధికి మలుపు.



- మాయమాటలకు మోసపోకుండా అభివృద్ధికి ఓటెయ్యండి.
- మూడవ వార్డు అభ్యర్థి వంగూరి గోపి.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 07 ( గురునాథం జిల్లా)

కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని అని 3వ వార్డు కౌన్సిలర్ వంగూరి గోపి అన్నారు. శనివారం 3వ వార్డులో గడప గడపకు పెద్ద ఎత్తున విస్తృత ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గోపి మాట్లాడుతూ, గడప గడపకు తిరుగుతూ ఓటర్లను కలిసి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అభివృద్దే ధ్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని వంగూరి గోపి ఓటర్లను కోరారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి, రెడ్డి పూర్తి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకోవచ్చు వార్డుని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు.

3 వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో సామినేని నరేష్, యాతకుల జ్యోతి మధుబాబు ,బుర్ర పుల్లారెడ్డి, కమతం వెంకటయ్య, వంగూరి యేసుపాదం, కమతం కోటేశ్వరరావు, బొల్లు కృష్ణయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 18వ వార్డులో ముమ్మర ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పుగండ్ల శ్రీనివాసరావు.




- నన్ను మీ సహోదరుడిగా ఆశీర్వదించండి.
- వార్డు అభివృద్ధికి సహకరించండి.
- 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పుగండ్ల శ్రీనివాసరావు .

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 07 ( గురునాథం జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పుగండ్ల శ్రీనివాసరావు ముమ్మర ప్రచారం చేస్తూ గడప గడపకు వెళుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ, మీ అందరి ఆదరాభిమానాలతో నాకు కేటాయించిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని, వార్డు అభివృద్ధికి మన ప్రియతమ నాయకులు నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున మున్సిపల్ నుండి నిధులను తీసుకువచ్చి మన వార్డు అభివృద్ధికి నా వంతు కర్తవ్యం గా పాటుపడతానని, మీ యొక్క సహాయ సహకారాలు అందిస్తారని, నేను మన వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క అవసరాలు తెలుసుకుంటూ, వార్డు ప్రజల కు ఏమేమి అవసరాలు ఉన్నవో సుదీర్ఘంగా సమీక్ష చేసి 18వ వార్డు లో గల ప్రజలకు అన్ని విధాలుగా సహకరిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ కాలవలు నిర్మాణం, అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరం ఉన్న కొలది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత కరెంటు పథకం, గ్యాస్ సబ్సిడీ పథకం, వికలాంగులకు, వయోవృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు రావటానికి ప్రయత్నం చేస్తానని, నన్ను మీ సహోదరుడిగా ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తారని, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను ఆశీర్వదిస్తారని మీ తోపుట్టుగా మీకు పేరు పేరునా నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులో గల స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళ సోదరీ, సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి కృషి చేస్తా ఆశీర్వదించండి.



12వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి వార్డు కౌన్సిలర్ జూకూరి విజయ అంజయ్య విస్తృత ప్రచారం.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 07 ( గురునాథం జిల్లా బ్యూరో)

కోదాడ మునిసిపల్ ఎన్నికల్లో 12 వ వార్డు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నన్ను ఆశీర్వదించి, గెలిపించాలని స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి జూకూరి విజయ అంజయ్య అన్నారు. శనివారం గడప గడపకు విస్తృతస్థాయి ప్రచారాన్ని నిర్వహించి ఓటర్ల ను అభ్యర్థించారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి. అభివృద్ధి బాధ్యత నాది అని భరోసా ఇస్తున్నాని అన్నారు. మున్సిపల్ అధికారుల సహకారంతో వార్డు అభివృద్ధి పథంలో నడిపిస్తా అన్నారు. నిరు పేదలకి కార్పొరేట్ వైద్యాన్ని అతి తక్కువ ఫీజుతో అందిస్తానని హామీ ఇచ్చారు. తన పిల్లలు స్వతాగా డాక్టర్లు కావడం వలన హాస్పటల్లో ఫీజు లేకుండా ఉచిత ఓపితో వైద్యం అందిస్తానని వార్డులోని ప్రధాన సమస్యలు తాగునీరు, విద్యుత్, వార్డు పరిశుభ్రత, డ్రైనేజ్, సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి పట్టణంలోని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

స్థానిక నాయకులు కార్యకర్తలు ఓటింగ్ పూర్తి అయ్యే వరకు విశ్రమించకుండా పార్టీ గెలుపు కు సైనికులా పని చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమంతరావు, శ్రీను, వంశీ, మణికంత, బాజీ, అనిలా, పెద్ద ఎత్తున మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# 12 వ వార్డు అభ్యర్థి మిర్యాల ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి ని కలసిన...



- మల్ రెడ్డి రామ్ రెడ్డి .చారకొండ వెంకటేష్
- 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో మీరు గెలవడం ఖాయం...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-

శనివారం కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీ 12వ వార్డు అభ్యర్థి స్వగృహంలో కార్పొరేషన్ చైర్మన్ ఇబ్రహీంపట్నం ఎం.ఎల్.ఏ. మల్ రెడ్డి రంగారెడ్డి సోదరుడు మల్ రెడ్డి రామ్ రెడ్డి కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్గా మన 12 వ వార్డు అభ్యర్థి మిర్యాల ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వార్డులో ప్రచారం గురించి చర్చించి కష్టపడి పని చేసే మీరు ఈ వార్డులో కచ్చితంగా గెలుస్తారు అని ధీమా వ్యక్తం చేసి మన వార్డులో సమస్యలు అడిగి తెలుసుకొని తగిన పరిష్కారాలకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి మీ అందరితో కలిసి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన ఠాకూర్ బాలాజీ సింగ్ తెలంగాణ విద్యా కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడి!





సత్యానికి శిక్ష.
ఎన్నికలవేళ జర్నలిస్టులపై దాడి..
నిజం చూపించడమే నేరమా.
డబ్బు పంపిణీ వీడియోలు చిత్రీకరించారనే ఆగ్రహంతో అభ్యర్థుల అనుచరుల ఘాతుకం

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 07 ( జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన దురదృష్టకరమైన సంఘటన.

కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా డబ్బు పంపిణీ జరుగుతున్న దృశ్యాలను వీడియోల రూపంలో చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై అభ్యర్థుల అనుచరులు దాడికి పాల్పడిన ఘటన పట్టణంలో కలకలం రేపింది.

ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు పంపిణీ చేస్తున్న దృశ్యాలను ప్రజల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో జర్నలిస్టులు వీడియోలు తీస్తుండగా, అడ్డుకునేందుకు కొందరు దుండగులు దాడి చేసి భయభ్రాంతులకు గురిచేశారు. ఈ దాడిలో పలువురు జర్నలిస్టులు గాయపడినట్లు సమాచారం.

ఈ ఘటనకు నిరసనగా బాధిత జర్నలిస్టులు కోదాడ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యానికి ముప్పు అని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఎన్నికల వేళ జర్నలిస్టులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను సహించబోమని జర్నలిస్టు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# పట్టణంలో ఘనంగా రామాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు



క్రైమ్ కౌంటర్ న్యూస్ సూర్యాపేట, ఫిబ్రవరి 07

: కీర్తి శేషులు రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో రైతు బజారు దగ్గర గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా నాయకులు మాట్లాడుతూ రమాబాయి అమ్మ అంటే త్యాగం ఒక పోరాటం చివరకు జాతి కోసం నలుగురు బిడ్డలను పోగొట్టుకున్న ఒక మహా తల్లి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లాకు చెందిన మాల మహానాడు నాయకులు కట్ల మురళి, కట్ట సైదులు, నామ వేణు, బోయిళ్ళ అఖిల్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# నిజం చూపించడమే నేరమా.









జర్నలిస్టులపై దాడి!
సత్యానికి శిక్ష.
ఎన్నికలవేళ జర్నలిస్టులపై దాడి..
డబ్బు పంపిణీ వీడియోలు చిత్రీకరించారనే ఆగ్రహంతో అభ్యర్థుల అనుచరుల ఘాతుకం

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 07 ( జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన దురదృష్టకరమైన సంఘటన.

కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా డబ్బు పంపిణీ జరుగుతున్న దృశ్యాలను వీడియోల రూపంలో చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై అభ్యర్థుల అనుచరులు దాడికి పాల్పడిన ఘటన పట్టణంలో కలకలం రేపింది.

ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు పంపిణీ చేస్తున్న దృశ్యాలను ప్రజల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో జర్నలిస్టులు వీడియోలు తీస్తుండగా, అడ్డుకునేందుకు కొందరు దుండగులు దాడి చేసి భయభ్రాంతులకు గురిచేశారు. ఈ దాడిలో పలువురు జర్నలిస్టులు గాయపడినట్లు సమాచారం.

ఈ ఘటనకు నిరసనగా బాధిత జర్నలిస్టులు కోదాడ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యానికి ముప్పు అని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఎన్నికల వేళ జర్నలిస్టులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను సహించబోమని జర్నలిస్టు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# ఓఆర్ఆర్‌పై ఘోర ప్రమాదం..



వీకెండ్‌లో బంధువులతో కలిసి విహార యాత్రకు వెళ్లిన ఓ కటుుంబం రోడ్డు ప్రమాదానికి గురయ్యింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. మరో ఐదుగురు గాయపడ్డారు. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు హటాహుటిన సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకున్నారు. రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి. క్షతగాత్రులను ఓ హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన పటాన్ చెరు సమీపంలో జరిగింది. హైదరాబాద్ శివారులో శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఔటర్ రింగు రోడ్డుపై జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా.. మరో ఐదుగురు గాయపడ్డారు. సరదాగా గడిపేందుకు వచ్చిన ఓ కుటుంబంలో ఈ ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. సంగారెడ్డి జిల్లా పోచారం సమీపంలో ఓఆర్ఆర్పై ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బోరంపేటలోని సింహపురి కాలనీకి చెందిన ఓ కుటుంబం... తన బంధువులతో కలిసి నెహ్రూ జూలాజికల్ పార్క్ వెళ్లారు. సాయంత్రం వరకూ అక్కడ సరదాగా గడిపి, కారులో తిరుగు పయనమయ్యారు. ఈ క్రమంలో పోచారం సమీపంలోకి రాగానే కారు ప్రమాదానికి గురయ్యింది. అదుపుతప్పి ఓఆర్ఆర్ నుంచి పల్టీలు కొట్టి కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులోని ఉన్న మౌనిక (36), నవీన్ (30) అక్కడికక్కడే మృతిచెందారు.

# జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య.




కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 07 ( జిల్లా బ్యూరో)

కోదాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను మద్యం, ధన ప్రలోభాలతో ప్రభావితం చేస్తున్న కాంగ్రెస్ నాయకుల అక్రమాలను వీడియోల్లో చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై దాడి చేయడం అత్యంత హేయమైన, నీచమైన చర్యగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నేత బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రంగా ఖండించారు.

ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. ప్రజలకు నిజాలు తెలియకూడదనే భయంతో మీడియా గొంతు నొక్కే ప్రయత్నమే ఈ దాడుల వెనుక ఉన్న అసలైన ఉద్దేశమని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియాపై దాడులు చేయడం రాజ్యాంగ విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు.

కోదాడ నియోజకవర్గంలో జర్నలిస్టులపై జరిగిన ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్న ఆయన, దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి, ఎలాంటి రాజకీయ ఒత్తిడులకు లోనుకాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను గట్టిగా డిమాండ్ చేశారు.

మీడియా స్వేచ్ఛను కాపాడటం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ గుర్తు చేశారు.

# మేళ్లచెరువులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ నూతన కమిటీ ఎన్నిక



అంబేద్కర్ యూత్ అధ్యక్షుడిగా చిన్నపంగు సైదులు

క్రైమ్ కౌంటర్ న్యూస్ మేళ్ళచెరవు ఫిబ్రవరి 07

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలోని హరిజనవాడ యువత సామాజిక చైతన్యం కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూత్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కమిటీ నూతన అధ్యక్షుడిగా చిన్నపంగు సైదులు ను ఏకగ్రీవంగా, ఉపాధ్యక్షుడిగా మహంకాళి రాజు ఎన్నికయ్యారు. హరిజనవాడ యువతలో అన్ని రంగాల్లో స్ఫూర్తిని నింపడం, సామాజిక అభివృద్ధికి తోడ్పడటం.రాబోయే ఏప్రిల్ 14న మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు ప్రకటించారు.యువతను అన్ని రంగాల్లో ముందుండి నడిపిస్తామని, బాధ్యతాయుతంగా పనిచేస్తామని నూతన కార్యవర్గం ఈ సందర్భంగా పేర్కొంది.ఈ కార్యక్రమంలో స్థానిక యువత మరియు దళిత సంఘాల నాయకులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

# మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట మున్సిపాలిటీ పరిధి కుడకుడ గ్రామంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్



క్రైమ్ కౌంటర్ న్యూస్ సూర్యాపేట (చివ్వేంల) ఫిబ్రవరి 07

ఈనెల 11వ తారీఖున జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి ప్రజల్లో భద్రత భరోసా నమ్మకం కల్పించడం ఎన్నికల నియమాలను పటిష్టంగా అమలు చేయడం ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా నిష్పక్షపాతంగా నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ నర్సింహ గారి ఆదేశాల మేరకు సూర్యాపేట కుడకుడ గ్రామంలో సబ్ డివిజన్ పోలీసులు అధ్వర్యంలో భారీ పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్ సూర్యాపేట పట్టణ రూరల్ ఇన్స్పెక్టర్లు వెంకటయ్య రాజశేఖర్ పాల్గొన్నారు. మున్సిపాలిటీలో ప్రధాన రహదారులు, సమస్యాత్మక ప్రాంతాలు, జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది.

ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసినా, అసాంఘిక శక్తులు తలదూర్చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడు 24/7 అందుబాటులో ఉంటుందని, ప్రజల రక్షణే తమ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం అయ్యేలా సహకరించాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం నందు సూర్యాపేట సర్కిల్ ఎస్సైలు సూర్యాపేట పట్టణ ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.




# విజయంతో మొదలుపెట్టిన భారత్..



ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌లో భాగంగా గ్రూప్ - ఏలో భారత్ తన తొలి మ్యాచ్‌ని విజయంతో ఆరంభించింది. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా యూఎస్ఏతో జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలర్లు రాణించారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ అద్భుత ఇన్నింగ్స్‌తో 161-9 పరుగులు చేసింది. 162 పరుగులతో బరిలోకి దిగిన యూఎస్ఏను భారత జట్టు 132 పరుగులకు కట్టడి చేసింది. దాంతో టీమిండియా 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026లో భారత్ తన ఆరంభ మ్యాచ్‌ని విజయంతో మొదలుపెట్టింది. యూఎస్ఏపై బ్యాటర్లు విఫలమైనప్పటికీ బౌలర్లు రాణించడంతో విజయం సాధించింది. సూర్యకుమార్ యాదవ్ అద్భుత బ్యాటింగ్‌కి తోడు మొహమ్మద్ సిరాజ్ కమ్ బ్యాక్ బౌలింగ్‌తో టీమిండియా పరుగుల తేడాతో గెలుపొందింది. భారత్ - యూఎస్ఏ మధ్య వాంఖడే వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో మోనాంక్ పటేల్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. యూఎస్ఏ పేస్ బౌలర్ల ధాటికి టీమిండియా టాప్ ఆర్డర్ విఫలమైంది. అభిషేక్ శర్మ, శివమ్ దుబే గోల్డెన్ డక్‌గా వెనుదిరగగా.. ఇషాన్ కిషన్, తిలక్ వర్మ తక్కువ పరుగులకే పెవిలియన్ బాట పట్టారు. రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ కూడా ఫెయిలయ్యారు. అయితే కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ఆఖరి వరకూ నిలబడి ఒంటరి పోరాటంతో 84 పరుగులు చేసి జట్టు స్కోర్‌ను 161కి తీసుకెళ్లాడు. టీమిండియా అందించిన 162 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన యూఎస్ఏ జట్టును టీమిండియా పేసర్లు ఆరంభంలోనే దెబ్బ తీశారు. ఆఖరి నిమిషంలో జట్టులోకి వచ్చిన మొహమ్మద్ సిరాజ్ అద్భుత బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. అర్ష్‌దీప్ సింగ్ కూడా రాణించడంతో యూఎస్ఏ జట్టు కేవలం 13 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఈ ఇద్దరే పవర్ ప్లే మొత్తం బౌలింగ్ చేయడంతో యూఎస్ఏ 31 పరుగులు మాత్రమే చేయగలిగింది. నాలుగు ఓవర్లకే మూడు వికెట్లు కోల్పోయిన జట్టును మిలింద్ కుమార్ - సంజయ్ కృష్ణమూర్తి ముందుకు తీసుకెళ్లారు. ఈ ఇద్దరూ కలిసి నాలుగో వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. 34 బంతుల్లో మూడు ఫోర్లు, 1 సిక్సర్‌తో 34 పరుగులు చేసిన మిలింద్ కుమార్ వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో స్టంప్ అవుట్ అయ్యాడు. దాంతో 12 ఓవర్లకు యూఎస్ఏ 71 పరుగులకు నాలుగు వికెట్లు కోల్పోయింది. అప్పటికే మ్యాచ్ చేజారిపోయినప్పటికీ సంజయ్ కృష్ణమూర్తి కాసేపు పోరాడాడు. 31 బంతులు ఆడిన సంజయ్ ఒక ఫోర్, రెండు సిక్సర్లతో 37 పరుగులు చేసి సిక్సర్‌కి ప్రయత్నించి బౌండరీ లైన్ వద్ద దొరికిపోయాడు. సంజయ్ అవుటైన వెంటనే హర్మీత్ సింగ్ కూడా గోల్డెన్ డకౌట్ అవుటయ్యాడు. శుభమ్ రంజనే ఆఖర్లో 22 బంతుల్లో పరుగులతో పోరాడిన ఫలితం లేకుండా పోయింది. నిర్ణీత 20 ఓవర్లలో యూఎస్ఏ 8 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది. దాంతో భారత్ 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత బౌలర్లలో మొహమ్మద్ సిరాజ్ మూడు వికెట్లు పడగొట్టగా.. అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. వరుణ్ చక్రవర్తికి ఒక వికెట్ దక్కింది.



# యూఎస్‌ఏతో తొలి మ్యాచ్‌కు బుమ్రా దూరం?



టీ20 వరల్డ్ కప్‌లో యూఎస్ఏతో జరిగే తొలి మ్యాచ్‌కు జస్ప్రీత్ బుమ్రా వైరల్ ఫీవర్ కారణంగా దూరమయ్యే అవకాశం ఉంది. అతడికి విశ్రాంతి ఇవ్వాలని జట్టు యాజమాన్యం నిర్ణయించింది. దీంతో మొహ్మద్ సిరాజ్‌కు అవకాశం దక్కే సూచనలు ఉన్నాయి. ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ ఓపెనింగ్ బాధ్యతలు చేపట్టనున్నారు. వాషింగ్టన్ సుందర్ ఇంకా ఫిట్ కాలేదు. భారత్ - యూఎస్ఏ మధ్య మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభం కానుంది. టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా అమెరికాతో జరగబోయే తొలి మ్యాచ్‌కు భారత జట్టు కీలక ఆటగాడు జస్ప్రీత్ బుమ్రా దూరమయ్యే అవకాశం కనిపిస్తోంది. వైరల్ ఫీవర్ కారణంగా బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు సమాచారం. శనివారం ముంబై వాంఖడే స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్‌లో బుమ్రాను తొందరపెట్టకుండా పూర్తిగా కోలుకునే వరకు విశ్రాంతి ఇవ్వనున్నారు. మ్యాచ్‌కు ముందు రోజు బుమ్రా మైదానానికి వచ్చినప్పటికీ, ప్రాక్టీస్‌లో పాల్గొనలేదు. దీంతో అతడు తుది జట్టులో ఉండే అవకాశం తక్కువగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో మొహమ్మద్ సిరాజ్‌కు తుది జట్టులో చోటు దక్కే అవకాశం ఎక్కువగా ఉంది. ఇటీవల హర్షిత్ రాణా గాయం కారణంగా టోర్నీకి దూరమైన నేపథ్యంలో సిరాజ్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఇక ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఇంకా పూర్తిగా ఫిట్ కాకపోవడం కూడా భారత జట్టుకు ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రిహాబిలిటేషన్‌లో ఉన్న సుందర్, తుది ఫిట్‌నెస్ క్లియరెన్స్ కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ కారణంగా తొలి మ్యాచ్‌కు భారత్‌కు కేవలం 13 మంది ఫిట్ ఆటగాళ్లే అందుబాటులో ఉండే పరిస్థితి ఏర్పడింది. బ్యాటింగ్ విభాగంలోనూ భారత జట్టు మార్పులకు సిద్ధమవుతోంది. తొలి మ్యాచ్‌లో అభిషేక్ శర్మతో కలిసి ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో ఇషాన్ ఓపెనర్‌గా 53 పరుగులు చేసి మంచి ఫామ్‌లో ఉన్నాడు. అలాగే న్యూజిలాండ్‌తో జరిగిన చివరి టీ20 మ్యాచ్‌లో వన్‌డౌన్‌లో 103 పరుగులు సాధించాడు. ప్రస్తుతం సంజూ శాంసన్ ఫామ్‌లో లేకపోవడంతో, జట్టు మేనేజ్‌మెంట్ ఇషాన్‌పై ఎక్కువ నమ్మకం పెట్టుకుంది. కీలక మ్యాచ్‌లో దూకుడుగా ఆడే ఇషాన్ భారత ఇన్నింగ్స్‌కు మంచి ఆరంభం ఇస్తాడని భావిస్తున్నారు. మొత్తంగా చూస్తే, బుమ్రా లేకపోవడం భారత బౌలింగ్ విభాగానికి కొంత లోటుగా మారే అవకాశం ఉంది. అయితే సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, బుమ్రా స్థానాన్ని భర్తీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అమెరికాతో జరిగే తొలి మ్యాచ్‌లో గెలుపుతో టోర్నీని ఆరంభించాలనే లక్ష్యంతో భారత్ బరిలోకి దిగనుంది.

# ఇంగ్లండ్‌ను ఇరగదీసిన కుర్రాళ్లు..



అండర్ -19 వన్డే ప్రపంచకప్‌లో భారత కుర్రాళ్లు అదరగొట్టారు. ఇంగ్లండ్‌ను మట్టికరిపించారు. అండర్ -19 ప్రపంచకప్ ఫైనల్‌లో ఏకంగా వంద పరుగుల తేడాతో గెలుపొందిన యువ భారత్.. ఆరోసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది. టోర్నీలో ఓటమనేదే లేకుండా అప్రతిహత విజయాలతో ఫైనల్ చేసిన భారత అండర్ -19 క్రికెట్ జట్టు.. ఫైనల్‌లోనూ అదిరే ప్రదర్శన చేసింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ భారత జట్టు.. ప్రత్యర్థి ముందు కొండంత లక్ష్యాన్ని ఉంచింది. దీంతో ఇన్నింగ్స్ ప్రారంభించముందే ఇంగ్లాండ్ మానసికంగా ఓడిపోయింది. అయినప్పటికీ 40 ఓవర్లు బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్. 311 పరుగులకు ఆలౌట్ అయ్యింది. భయం లేదు.. బెరుకు లేదు.. అదురు లేదు.. బెదురు లేదు.. అండర్ -19 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో భారత కుర్రాళ్ల ఆటను వర్ణించడానికి మాటలు చాలవు. టోర్నీలో ఓటమన్నదే లేకుండా ఫైనల్ చేరిన యువ భారత్.. తుదిపోరులో ఇంగ్లండ్‌ను ఇరగదీసింది. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ సంచలన ఇన్నింగ్స్‌తో.. ఛేజింగ్ మొదలెట్టకముందే ఇంగ్లండ్ సగం ఓడిపోయింది. దీంతో 100 పరుగుల తేడాతో విజయం సాధించి.. అండర్ -19 ప్రపంచకప్‌ను టీమిండియా ఆరోసారి కైవసం చేసుకుంది. అండర్ -19 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. వైభవ్ సూర్యవంశీ సంచలన ఇన్నింగ్స్‌తో నిర్ణీత ఓవర్లలో 411 పరుగుల భారీ స్కోరు చేసింది. ముఖ్యంగా ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడిన వైభవ్ సూర్యవంశీ.. సిక్సర్లు, ఫోర్లతో ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుపడ్డాడు. 55 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇక సెంచరీ చేసిన తర్వాత వైభవ్ సూర్యవంశీ ఇన్నింగ్స్ టాప్ గేర్‌లోకి దూసుకెళ్లింది. 25 బాల్స్‌లోనే మరో 75 పరుగులు రాబట్టాడు. ఈ క్రమంలోనే మరో భారీ షాట్‌కు ప్రయత్నించిన సూర్యవంశీ.. క్యాచ్ అవుట్ అయ్యాడు. 80 బాల్స్ ఆడిన వైభవ్ సూర్యవంశీ.. 15 ఫోర్లు, 15 సిక్సర్లతో 175 పరుగులు చేశాడు. దీంతో భారతజట్టు 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 411 పరుగులు చేసింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే 53 పరుగులు చేయగా.. అభిజ్ఞాన్ కుందు 40 పరుగులతో రాణించాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో మింటో 3 మూడు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 412 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ భారత బౌలర్ల ముందు తేలిపోయింది. 40.2 ఓవర్లలో 311 పరుగులకు ఇంగ్లండ్ ఆలౌట్ అయ్యింది. ఫాల్కనర్ 115 పరుగులతో ఒంటరి పోరాటం చేసినా ప్రయోజనం లేకపోయింది. బెన్ డాకిన్స్ 66 పరుగులు, బెన్ మేయెస్ 45 పరుగులు చేశాడు. భారత బౌలర్లలో అంబరీష్ మూడు వికెట్లు, దీపేశ్ రెండు వికెట్లు పడగొట్టారు. మరోవైపు వైభవ్ సూర్యవంశీని ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు వరించాయి. మరోవైపు అండర్ 19 ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ద ఫైనల్, ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ గెలుచుకున్న తొలి క్రికెటర్‌గా వైభవ్ సూర్యవంశీ నిలిచాడు.

# పాక్‌ను వణికించిన నెదర్లాండ్స్..



టీ - 20 వరల్డ్ కప్ 2026ను పాకిస్తాన్ జట్టు విజయంతో ఆరంభించింది. కొలంబో వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో నెదర్లాండ్స్ ఆటగాళ్లు అద్భుత ప్రదర్శన చూపెట్టారు. టాస్ గెలిచిన పాకిస్తాన్ జట్టు బౌలింగ్ ఎంచుకుని నెదర్లాండ్స్‌ను బ్యాటింగ్‌కి ఆహ్వానించింది. నెదర్లాండ్స్ ఓపెనర్ మైకేల్ లెవిట్‌తో పాటు కెప్టెన్ ఎడ్వర్డ్స్ రాణించినా ఆఖర్లో బ్యాటర్లు విఫలమవ్వడంతో 19.5 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌట్ అయ్యారు. ఈజీ టార్గెట్‌తో బరిలోకి దిగిన పాకిస్తాన్ జట్టు ఒకానొక దశలో ఓడిపోతుంది అనుకున్నారు.. కానీ ఫాహిమ్ అష్రఫ్ అద్భుత ప్రదర్శనతో 19.3 ఓవర్లలో విజయం సాధించింది. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ ఆరంభ మ్యాచ్ హై టెన్షన్‌గా సాగింది. లో టార్గెట్ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఆల్‌మోస్ట్ ఓడిపోయినంత పని చేసింది. 19వ ఓవర్‌లో ఫాహిమ్ అష్రఫ్ సిక్సర్ల మోత మోగించడంతో ఎట్టకేలకు బయటపడింది. ఒక్క ఓవర్‌లోనే 24 పరుగులు బాదడంతో పాకిస్తాన్ గెలుపొందింది. 11 బంతుల్లో 29 పరుగులతో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనతో ఫాహీమ్ అష్రఫ్ హీరో ఆఫ్ ది పాకిస్తాన్‌గా నిలిచాడు. కొలంబో వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా బౌలింగ్ ఎంచుకుని నెదర్లాండ్స్‌ను బ్యాటింగ్‌కి ఆహ్వానించాడు. ఆరంభంలో అదరగొట్టిన నెదర్లాండ్స్ ఆటగాళ్లు పవర్ ప్లేలో 50 పరుగులు రాబట్టారు. మిడిల్ ఓవర్లలో కూడా రాణించిన నెదర్లాండ్స్ జట్టు.. డెత్ ఓవర్లలో వికెట్లు కోల్పోయింది. దాంతో 19.5 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌట్ అయింది. ఈజీ టార్గెట్‌తో బరిలోకి దిగిన పాకిస్తాన్ జట్టుకు ఓపెనర్ సైమ్ అయూబ్ అద్భుత ఆరంభం ఇచ్చాడు. బౌండరీలతో డీలింగ్ చేసిన అయూబ్ 13 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. కెప్టెన్ సల్మాన్ అలీ అఘా కూడా దూకుడుగా ఆడి 8 బంతుల్లో 3 ఫోర్లతో 12 పరుగులు చేసి పెవిలియన్ బాట పట్టాడు. పవర్ ప్లేలోనే ఈ ఇద్దరూ అవుటైనప్పటికీ పాక్ 61 పరుగులు చేసింది. షాహిబ్‌జాద్ ఫర్హాన్ దూకుడు పెంచి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. బాబర్ ఆజామ్ నిలకడగా ఆడుతున్నా ఫర్హాన్ పవర్ హిట్టింగ్ చేశాడు. 31 బంతులు ఆడిన ఫర్హాన్ 4 ఫోర్లు, రెండు సిక్సర్లతో 47 పరుగులు చేసి హాఫ్ సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. ఫర్హాన్ అవుటైన వెంటనే ఉస్మాన్ ఖాన్ (0), బాబర్ ఆజామ్ (15) వికెట్లు కోల్పోయారు. దాంతో పాక్ 100 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. మొహమ్మద్ నవాజ్, షాదాబ్ ఖాన్ జట్టు బాధ్యతలు తీసుకుంటారని అనుకున్నా.. ఈ ఇద్దరు ఆటగాళ్లు దారుణంగా విఫలమయ్యారు. నవాజ్ 13 బంతుల్లో కేవలం 6 పరుగులే చేసి అవుటవ్వగా, షాదాబ్ ఖాన్ 12 బంతుల్లో 8 పరుగులు చేశాడు. ఈ ఇద్దర్లో ఒక్కరు కూడా కనీసం ఒక్క బౌండరీ కూడా నమోదు చేయలేదు. దాంతో పాకిస్తాన్ 114 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. ఆఖర్లో ఫాహీమ్ అష్రఫ్ 11 బంతుల్లో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లతో 29 పరుగులతో నాటౌట్‌గా నిలవడంతో పాకిస్తాన్ 19.3 ఓవర్లలో 148 పరుగులు చేసి, మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది.




# కళ్లు చెదిరేలా 'ధురంధర్ 2' ప్రీ రిలీజ్ బిజినెస్..



గతేడాది బాలీవుడ్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్ బ్లాక్‌బస్టర్ విజయంతో రూ.1300 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. ఆ విజయానికి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న ధురంధర్ 2 మార్చి 19, 2026న పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో విడుదలకు సిద్ధమవుతోంది. ఇటీవల విడుదలైన టీజర్ యాక్షన్, దేశభక్తి డైలాగ్స్‌తో సినిమాపై అంచనాలను భారీగా పెంచింది. రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న ఈ చిత్రానికి ప్రీ రిలీజ్ బిజినెస్ భారీగా జరిగి రిలీజ్‌కు ముందే బడ్జెట్ రికవరీ అయినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. గతేడాది బాలీవుడ్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ఇండియన్ సినిమా హిస్టరీలోనే ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించింది. ముందస్తు హైప్ లేకుండా థియేటర్లలోకి వచ్చి సంచలన విజయం సాధించిన ఈ చిత్రం, భారీ యాక్షన్ సన్నివేశాలు, గ్రిప్పింగ్ కథనం, పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌లతో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసింది. భారత్‌ఉపాకిస్థాన్ నేపథ్యంతో తెరకెక్కిన కథ ప్రేక్షకుల్లో దేశభక్తి భావాలను రగిలించింది. వరల్డ్‌వైడ్‌గా రూ.1300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి 2025లో అత్యధిక కలెక్షన్లు సాధించిన ఇండియన్ సినిమాగా రికార్డు సృష్టించింది. థియేటర్లలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీలోనూ భారీ వ్యూస్‌తో దూసుకుపోతోంది. ఫస్ట్ పార్ట్‌ని ప్రేక్షకులు ఇంకా ఎంజాయ్ చేస్తుండగానే మేకర్స్ సీక్వెల్‌ను ప్రకటించి అంచనాలను మరింత పెంచారు. ఫస్ట్ పార్ట్ కేవలం హిందీలో మాత్రమే రిలీజ్ కాగా.. ' ధురంధర్ 2 ' పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో విడుదలకు సిద్ధమవుతోంది. 2026, మార్చి 19న గ్రాండ్ రిలీజ్‌కు ప్లాన్ చేసిన ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోంది. ఇటీవల విడుదలైన టీజర్ యాక్షన్, థ్రిల్ ఎలిమెంట్స్‌తో సినిమాపై అంచనాలను కొత్త స్థాయికి తీసుకెళ్లింది. టీజర్‌లో ఫస్ట్ పార్ట్ చివర్లో చూపించిన కీలక సన్నివేశాలను రిఫ్రెష్ చేస్తూనే, మరింత భారీ యాక్షన్‌కు సంకేతాలు ఇచ్చారు. "ఇది నూతన భారతదేశరౌ సరిహద్దులు దాటి చొరబడుతుందౌ దెబ్బ కొట్టి తీరుతుంది" అనే డైలాగ్ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. ఈ చిత్రానికి ఆదిత్య ధర్ దర్శకత్వంతో పాటు నిర్మాణ బాధ్యతలు కూడా వహిస్తున్నారు. ఫస్ట్ పార్ట్‌లో భారత గూఢచారిగా రణ్‌వీర్ సింగ్ చూపిన ఎనర్జీ, కమిట్‌మెంట్‌కు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వచ్చింది. సెకండ్ పార్ట్‌లో అతడి పాత్ర మరింత శక్తివంతంగా, డార్క్ షేడ్స్‌తో కనిపించనుందని టాక్. సీక్వెల్‌లో రణ్‌వీర్ సింగ్ పాత జీవితం, అతడు కొత్త ప్రపంచంలో ఎలా ఎదిగాడు అనే కోణాన్ని మరింత లోతుగా చూపించనున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా... 'ధురంధర్ 2' ప్రీ రిలీజ్ బిజినెస్‌పై ట్రేడ్ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ సినిమాకు నాన్–థియేట్రికల్ రైట్స్ ద్వారానే భారీ మొత్తం రాబట్టినట్లు సమాచారం. సినిమా బడ్జెట్ సుమారు రూ.250 కోట్లుగా అంచనా వేస్తుండగా, డిజిటల్, శాటిలైట్, ఆడియో రైట్స్ ద్వారా ఇప్పటికే ఆ మొత్తం రికవరీ అయిందని ట్రేడ్ టాక్. ప్రముఖ ఆడియో సంస్థ టీ–సిరీస్ ఈ సినిమా మ్యూజిక్ రైట్స్ కోసం ఏకంగా రూ.60 కోట్లు చెల్లించగా, డిజిటల్ రైట్స్‌ను జియో హాట్‌స్టార్ రూ.150 కోట్లకు పైగా వెచ్చించి సొంతం చేసుకున్నట్లు బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. శాటిలైట్ రైట్స్ కూడా భారీ రేటుకు అమ్ముడుపోయినట్టు సమాచారం.మొత్తంగా, రిలీజ్‌కు ముందే రూ.250 కోట్లకు పైగా నాన్–థియేట్రికల్ బిజినెస్ జరగడంతో 'ధురంధర్ 2' మేకర్స్ అప్పుడే సేఫ్ జోన్‌లోకి వెళ్లిపోయారని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఫస్ట్ పార్ట్ కేవలం హిందీ వెర్షన్‌తోనే రూ.1300 కోట్లు రాబట్టగా, ఈసారి ఐదు భాషల్లో విడుదలవుతున్న సీక్వెల్ రూ.2000 కోట్ల క్లబ్‌లోకి ఎంటర్ కావడం ఖాయమనే అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# గ్లామరస్ ఫోటోలు వదిలిన రిద్ధి కుమార్

రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందిన హారర్ ఫాంటసీ కామెడీ చిత్రం 'ది రాజాసాబ్' సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను అలరించింది. ఈ సినిమాలో ముగ్గురు కథానాయికలు నటించగా, వారిలో రిద్ధి కుమార్ ఒకరు. గతంలో ప్రభాస్ నటించిన 'రాధే శ్యామ్' చిత్రంలో ఒక కీలక పాత్రలో మెరిసిన ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు 'రాజాసాబ్'లో అనీత అనే పాత్రతో మరోసారి డార్లింగ్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంది. కేవలం ఒక నెల వ్యవధిలోనే ఈ సినిమా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జియో హాట్‌స్టార్'లో ఫిబ్రవరి 6 నుండి స్ట్రీమింగ్ అవుతోంది. ఈ డిజిటల్ విడుదల సందర్భంగా చిత్ర బృందం థియేటర్లో మిస్ అయిన ప్రభాస్ కొత్త లుక్ ఉన్న 'ఎక్స్‌టెండెడ్ కట్'ను కూడా అందుబాటులోకి తెచ్చింది. ఈ క్రమంలోనే రిద్ధి కుమార్ తన సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో కొన్ని సరికొత్త గ్లామరస్ ఫోటోలను పంచుకుంది. ముఖ్యంగా గ్రీస్‌లో 'నాచే నాచే' పాట చిత్రీకరణ సమయంలో దిగిన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ అభిమానులను కట్టిపడేస్తోంది. "అనీత ఫ్రమ్ రాజాసాబ్" అంటూ ఆమె పెట్టిన పోస్ట్‌లు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. థియేటర్లలో మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, ఓటీటీలో మాత్రం ఈ సినిమా భారీ వ్యూస్‌తో దూసుకుపోతోంది. రిద్ధి కుమార్ గ్లామర్ మరియు ఆమె పర్ఫార్మెన్స్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలా తన రెండో ప్రాజెక్టులోనూ ప్రభాస్‌తో కలిసి నటించడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా ఈ బ్యూటీ భావిస్తోంది. ఈ సినిమా ఓటీటీలో టాప్ ట్రెండింగ్‌లో ఉండటంతో చిత్ర యూనిట్ హర్షం వ్యక్తం చేస్తోంది. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిన హారర్ ఫాంటసీ ఎంటర్‌టైనర్ 'ది రాజాసాబ్' 2026 సంక్రాంతి కానుకగా జనవరి 9న థియేటర్లలోకి వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే. వెండితెరపై తన మార్కు వింటేజ్ లుక్స్ మరియు కామెడీ టైమింగ్‌తో ప్రభాస్ అభిమానులను అలరించగా, ఈ చిత్రం ఇప్పుడు తాజాగా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జియో హాట్‌స్టార్'లో ఫిబ్రవరి 6 నుండి స్ట్రీమింగ్ అవుతోంది. ఈ డిజిటల్ విడుదల సందర్భంగా మేకర్స్ ఒక అద్భుతమైన సర్‌ప్రైజ్‌ను అందించారు; థియేటర్లలో సాంకేతిక కారణాల వల్ల మరియు నిడివి సమస్యల వల్ల తొలగించిన సుమారు నాలుగు నిమిషాల నిడివి గల ప్రభాస్ 'ఓల్డ్ లుక్' సన్నివేశాలను కలిపి 'ఎక్స్‌టెండెడ్ కట్'ను ఓటీటీలో అందుబాటులోకి తెచ్చారు. ఈ చిత్రంలో అనీత అనే కీలక పాత్రలో నటించిన రిద్ధి కుమార్, తన నటనతో మరియు గ్లామర్‌తో ప్రేక్షకులను మరోసారి కట్టిపడేసింది. గతంలో 'రాధే శ్యామ్'లో ప్రభాస్‌తో కలిసి పనిచేసిన ఆమెకు, ఇది వరుసగా రెండో ప్రాజెక్ట్ కావడం విశేషం. ఓటీటీ విడుదలతో వస్తున్న క్రేజ్‌ను పురస్కరించుకుని, రిద్ధి తన సోషల్ మీడియా వేదికగా సినిమా షూటింగ్ సమయంలో గ్రీస్‌లో 'నాచే నాచే' పాట చిత్రీకరణలో దిగిన బిహైండ్ ది సీన్స్ ఫోటోలను పంచుకుంది. ఈ గ్లామరస్ ఫోటోలు చూసిన అభిమానులు "డార్లింగ్ రాజాసాబ్‌కు తగిన అందగత్తె" అంటూ కామెంట్లతో సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దాదాపు 208 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను సాధించగా, డిజిటల్ వేదికపై అంతకంటే మించిన ఆదరణను పొందుతూ జియో హాట్‌స్టార్ సర్వర్లపై విపరీతమైన ఒత్తిడిని కలిగిస్తోంది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం, ప్రస్తుతం ట్రెండింగ్‌లో నంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. రిద్ధి కుమార్ పంచుకున్న ఈ లేటెస్ట్ గ్లామరస్ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతుండటంతో ఆమె ఫాలోయింగ్ ఒక్కసారిగా పెరిగింది. ఈ ఎక్స్‌టెండెడ్ వెర్షన్ ద్వారా సినిమా కథలో ఉన్న మరిన్ని కొత్త కోణాలు మరియు ప్రభాస్ మాస్ స్వాగ్‌ను ఓటీటీలో వీక్షించడానికి ప్రేక్షకులు అత్యంత ఆసక్తిని కనబరుస్తున్నారు.



# హీరో కాదు విలన్‌గా నటిస్తా...



టాలీవుడ్‌లో హిట్ మిషన్‌గా గుర్తింపు పొందిన అనిల్ రావిపూడి వరుస బ్లాక్‌బస్టర్లతో దూసుకుపోతున్నారు. 2025, 2026 సంక్రాంతి సీజన్లలో రూ.300 కోట్ల క్లబ్ సినిమాలతో అరుదైన రికార్డ్ సృష్టించిన ఆయన తాజాగా వెంకటేష్‌తో మరో సినిమా తీస్తున్నట్లు తెలుస్తోంది . ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ స్క్రిప్ట్ పనుల్లో అనిల్ బిజీగా ఉన్నారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ హీరోగా కాకుండా విలన్ పాత్రలు చేయడం తనకు ఇష్టమని వెల్లడించారు . టాలీవుడ్‌లో ప్రస్తుతం హిట్ మిషన్ అంటే ముందుగా గుర్తుకొచ్చే పేరు దర్శకుడు అనిల్ రావిపూడి . వరుస విజయాలతో స్టార్ డైరెక్టర్‌గా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్నారు అనిల్. ఏటా సంక్రాంతి సీజన్‌ను టార్గెట్ చేస్తూ బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించడం ఆయన స్టైల్‌గా మారింది. 2025 సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం'తో భారీ విజయాన్ని అందుకున్న అనిల్ రావిపూడి, 2026 సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిన మన శంకర్ వరప్రసాద్ గారు చిత్రంతో మరో బ్లాక్‌బస్టర్‌ను ఖాతాలో వేసుకున్నారు. వరుసగా రెండు సంక్రాంతులకు రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన సినిమాలు ఇవ్వడం ద్వారా అనిల్ రావిపూడి తెలుగు సినీ పరిశ్రమలో అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. ఈ విజయాల నేపథ్యంలో అనిల్ రావిపూడి నెక్స్ట్ మూవీపై అంచనాలు మరింత పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం ఆయన మళ్లీ విక్టరీ స్టార్ వెంకటేష్‌తో సినిమా చేయడానికి రెడీ అవుతున్నారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఎఫ్2', 'ఎఫ్3', 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలు సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే కాంబినేషన్‌లో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతుండటంతో ఫ్యాన్స్‌లో ఆసక్తి పెరిగింది. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ పనుల్లో అనిల్ రావిపూడి బిజీగా ఉన్నారని, త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమాలో వెంకటేష్ సరసన పూజా హెగ్డే నటించే అవకాశముందని కూడా టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉండగా, తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనిల్ రావిపూడి తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. దర్శకుడిగా తనదైన మార్క్ చూపిస్తోన్న ఆయన హీరోగా ఎప్పుడు నటిస్తారంటూ తరుచూ ప్రశ్న ఎదురవుతుంటుంది.. అలాగే తాజా ఇంటర్వ్యూలోనూ "డైరెక్టర్‌గా కాకుండా నటుడిగా అవకాశం వస్తే హీరోగా చేస్తారా, విలన్‌గా చేస్తారా?" అనే ప్రశ్న ఎదురవ్వగా, అనిల్ రావిపూడి ఆసక్తికర సమాధానం ఇచ్చారు. హీరోగా నటించడం కంటే విలన్ పాత్రలు చేయడమే తనకు ఎక్కువ ఇష్టమని వెల్లడించారు. మీకు అత్యంత ఇష్టమైన విలన్ ఎవరు అని అడిగితే, లెజెండరీ నటుడు రఘువరన్ పేరు చెప్పడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రఘువరన్ లాంటి పవర్‌ఫుల్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు చేయాలని తనకు ఎప్పటినుంచో కోరికగా ఉందని, అయితే ప్రస్తుతానికి మాత్రం పూర్తిగా దర్శకత్వంపైనే ఫోకస్ పెట్టానని, యాక్టింగ్ విషయమై ఎలాంటి ప్లాన్ లేదని తెలిపారు.

# మీరేంట్రా పెట్టి చంపేసేలా ఉన్నారు..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజా సాబ్ ఇప్పుడు జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతూ మరోసారి వైరల్‌గా మారింది. థియేటర్లలో మిక్స్‌డ్ టాక్ వచ్చినా, ఓటీటీలోకి రావడంతో అభిమానులు సందడి చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ జియో హాట్‌స్టార్ ఆఫీస్‌కు భారీగా బిర్యానీ ఆర్డర్లు పెట్టారు. దీనికి సంబంధించిన ఫోటోలను హాట్‌స్టార్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ "అంతా లవ్వౌ మీరు మాత్రం పెట్టి చంపేస్తున్నారు" అంటూ క్యాప్షన్ ఇవ్వడం వైరల్‌గా మారింది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన తాజా చిత్రం 'ది రాజా సాబ్' థియేటర్లలో మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే. సంక్రాంతి కానుకగా భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా, ఓ వర్గం ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది. అయితే థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు, అలాగే మళ్లీ చూడాలనుకునే అభిమానులకు ఇప్పుడు ఓటీటీ ద్వారా మరో అవకాశం లభించింది. ఫిబ్రవరి 6 నుంచి ఈ సినిమా జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుండటంతో ప్రభాస్ అభిమానుల్లో మళ్లీ సందడి మొదలైంది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా డిజిటల్ ప్రేక్షకులను పలకరిస్తోంది. ఓటీటీ రిలీజ్ సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ చేసిన పని ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. కొంతమంది అభిమానులు జియో హాట్‌స్టార్ ఆఫీస్‌కు పెద్ద ఎత్తున బిర్యానీ పార్సెల్స్ ఆర్డర్ చేయడం వైరల్ అవుతోంది. ఈ ఫుడ్ ఆర్డర్లకు సంబంధించిన ఫోటోలను జియో హాట్‌స్టార్ తమ అధికారిక సోషల్ మీడియా అకౌంట్‌లో షేర్ చేయడం మరింత ఆసక్తికరంగా మారింది. ఆ ఫోటోలతో పాటు "లవ్వౌ లవ్వౌ అంతా లవ్వే. థాంక్యూ డార్లింగ్. అందరూ కొట్టి చంపేస్తారౌ మీరు మాత్రం పెట్టి చంపేస్తున్నారు" అంటూ సరదా క్యాప్షన్ ఇవ్వడం నెటిజన్లను ఆకట్టుకుంది. దీంతో ఈ పోస్టు క్షణాల్లోనే వైరల్‌గా మారింది. ఈ పోస్టును చూసిన నెటిజన్లు కూడా ఫన్నీ కామెంట్లతో స్పందిస్తున్నారు. "ప్రభాస్ ఫుడ్‌తో ఎలా చంపేస్తాడో, అతడి ఫ్యాన్స్ కూడా అలాగే ఉన్నారు", "ఇదీ ఫ్యాన్‌డమ్ అంటే", "డార్లింగ్ స్టైల్ ఫాలో అవుతున్న అభిమానులు" అంటూ కొంటె కామెంట్లు చేస్తున్నారు. ప్రభాస్ ఫుడ్ లవర్ అనే విషయం ఇండస్ట్రీలోనే కాదు, అభిమానులకు బాగా తెలిసిన విషయమే. ఆయన ఎవరికైనా భోజనం పంపిస్తే అది మామూలు స్థాయిలో ఉండదని పలువురు సెలబ్రిటీలు గతంలోనే చెప్పుకొచ్చారు. ప్రభాస్ తమ డైట్‌ని చెడగొట్టేశాడని చాలామంది హీరోయిన్లు గతంలో ఇంటర్వ్యూల్లో సరదాగా చెప్పుకొచ్చారు. అదే ప్రేమను ఇప్పుడు ప్రభాస్ అభిమానులు కూడా ఫాలో అవుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇదిలా ఉండగా గతంలో 'ది రాజా సాబ్' సినిమాకు థియేటర్లలో ఫ్లాప్ టాక్ వచ్చిన సమయంలో కూడా ప్రభాస్ అభిమానులు డిఫరెంట్‌గా స్పందించిన విషయం తెలిసిందే. అప్పట్లో ఈ సినిమా దర్శకుడు మారుతి ఇంటికి వరుసగా ఫుడ్ ఆర్డర్లు పెట్టి ఆయన్ని ట్రోల్ చేసిన ఘటన సోషల్ మీడియాలో పెద్ద చర్చగా మారింది. స్విగ్గీ, జొమాటో ద్వారా భారీగా క్యాష్ ఆన్ డెలివరీ ఆర్డర్లు పెట్టి డైరెక్టర్‌ను ఇబ్బంది పెట్టారనే వార్తలు కూడా అప్పట్లో వైరల్ అయ్యాయి. ఇప్పుడు అదే సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న వేళ, ఫ్యాన్స్ ఆ రివెంజ్ మూడ్‌ను పక్కన పెట్టి ప్రేమతో జియో హాట్‌స్టార్ ఆఫీస్‌కు ఫుడ్ ఆర్డర్లు పెట్టడం మరోసారి చర్చనీయాంశంగా మారింది. 'ది రాజా సాబ్' ఓటీటీ రిలీజ్‌తో పాటు, ప్రభాస్ ఫ్యాన్స్ చేసిన ఈ ఫుడ్ హంగామా ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్ టాపిక్‌గా మారింది.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com